प्रेस प्रकाशनी PRESS RELEASE

भारतीय रिज़र्व बैंक

RESERVE BANK OF INDIA

वेबसाइट : www.rbi.org.in/hindi

Website : www.rbi.org.in

ई-मेल/email : helpdoc@rbi.org.in

**संचार विभाग,** केंद्रीय कार्यालय, शहीद भगत सिंह मार्ग, फोर्ट, मुंबई - 400 001

**Department of Communication**, Central Office, Shahid Bhagat Singh Marg, Fort, Mumbai - 400 001 फोन/Phone: 022 - 2266 0502

**తేదీ: 26/03/2024**

# తమిళనాడులోని దిండిగుల్‌లో గల దిండిగుల్ పట్టణ సహకార బ్యాంకు లిమిటెడ్‌పై ద్రవ్య జరిమానా విధించిన ఆర్.బి.ఐ

తమిళనాడులోని దిండిగుల్‌లో గల దిండిగుల్ పట్టణ సహకార బ్యాంకు లిమిటెడ్‌పై 2024 ఫిబ్రవరి 28 నాడు జారీ చేసిన ఉత్తర్వు ద్వారా రూ.25,000(ఇరవై ఐదు వేల రూపాయలు మాత్రమే) ద్రవ్య జరిమానా విధిస్తున్నట్లు భారతీయ రిజర్వు బ్యాంకు(ఆర్.బి.ఐ) ప్రకటించింది. 'యూఎస్‌బీల ఎక్స్‌పోజర్ నిబంధనలు మరియు చట్టబద్ధమైన/ఇతర నిబంధనల'కు సంబంధించి ఆర్.బి.ఐ జారీ చేసిన కొన్ని నిబంధనలకు కట్టుబడి ఉండటంలో దిండిగుల్ పట్టణ సహకార బ్యాంకు విఫలం కావడంతో భారతీయ రిజర్వు బ్యాంకు ఈ జరిమానా విధించింది. బ్యాంకింగ్ నియంత్రణా చట్టం, 1949లోని సెక్షన్ 46(4)(i) మరియు సెక్షన్ 56తో కలుపుకుని, సెక్షన్ 47A(1)(c) కింద ఆర్.బి.ఐకి కల్పించబడిన అధికారాలను వినియోగించుకుని ఈ జరిమానా విధించింది.

2022 మార్చి 31 నాటికి బ్యాంకు ఆర్థిక పరిస్థితిని పరిగణనలోకి తీసుకున్న ఆర్.బి.ఐ చట్టబద్ధమైన తనిఖీ నిర్వహించింది. ఆర్.బి.ఐ మార్గదర్శకాలను పాటించకపోవడం, సంబంధిత ఇతర నిర్ధారణల ఆధారంగా, తాము జారీ చేసిన మార్గదర్శకాలను

పాటించనందుకు ఎందుకు ద్రవ్య జరిమానా విధించకూడదో తెలుపాలంటూ దిండిగుల్ పట్టణ సహకార బ్యాంకుకు ఆర్.బి.ఐ షోకాజు నోటీసు జారీ చేసింది.

షోకాజు నోటీసుకు బ్యాంకు ఇచ్చిన ప్రత్యుత్తరం, వ్యక్తిగత విచారణ సమయంలో బ్యాంకు మౌఖికంగా తెలిపిన సమాధానాన్ని పరిగణనలోకి తీసుకున్న ఆర్.బి.ఐ.. నామినల్ మెంబర్లకు నిర్దేశించిన పరిమితికి మించి రుణాలు మంజూరు చేయడాన్ని కొనసాగించిందని గుర్తించింది. దీంతో, దిండిగుల్ పట్టణ సహకార బ్యాంకు లిమిటెడ్‌పై ఆర్.బి.ఐ ద్రవ్య జరిమానా విధించింది.

ఆర్.బి.ఐ తీసుకున్న ఈ చర్య నియంత్రణ ప్రమాణాలకు కట్టుబడి ఉండటంలో లోపాల కారణంగా తీసుకున్నదే కానీ, బ్యాంకు తన వినియోగదారులతో కుదుర్చుకున్న ఏదైనా లావాదేవీ లేదా ఒప్పందం యొక్క చెల్లుబాటుపై వ్యక్తీకరించే అభిప్రాయంగా మాత్రం పరిగణించరాదు. ఈ ద్రవ్య జరిమానా విధింపు బ్యాంకుపై ఆర్.బి.ఐ తీసుకునే మరే ఇతర చర్యలకు పక్షపాత ధోరణిగా ఉండదు.

**(యోగేష్ దయాళ్)**

**చీఫ్ జనరల్‌మేనేజర్**

**పత్రికా ప్రకటన :2023-2024/2123**